


నేటి వార్తలకు...నేడే అక్షర రూపం

# భూగోళ

E-NEWS



Published from Bhupalapally | సంపుటి :14 | బుధవారం, మార్చి 11 2026 | సంచిక : 119


# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి




2లో

## శిక్షణా కేంద్రంతో యువతకు ఉపాధి అవకాశాలు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ**



2లో



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే

## అన్ని వర్గాలకు సమన్యాయం

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట ఇఫ్తార్ విందులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 3లో



## మార్చి 12 శిక్షణా కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



3లో

# ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## మెడికవర్ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం



**భూపాలపల్లి భూగోళం ప్రతినిధి:**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉండటం అవసరమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐడీఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో మెడికవర్ వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు ఈ మెగా ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు.

ఈ శిబిరంలో మెడికవర్ ప్రభుత్వ వైద్య బృందం రక్తపోటు, షుగర్, గుండె, కంటి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉద్యోగులకు అవసరమైన ఆరోగ్య సూచనలు అందించారు.




ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, టీజీఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా. మధుసూదన్, ఫణి కుమార్, డా. వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, స్వాతి, టీజీఓ ప్రతినిధులు, మెడికవర్ ప్రభుత్వ వైద్యులు డా. శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణా కేంద్రంతో యువతకు ఉపాధి అవకాశాలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, భూగోళం ప్రతినిధి:**ఉన్నత శిక్షణా కేంద్రంతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. భూపాలపల్లి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉన్నత శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ద్విమితి, త్రిమితి యంత్రాలు, ఆధునిక సిఎన్‌సి యంత్రం, రోబోటిక్ వెల్డింగ్ యంత్రం, విద్యుత్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన విద్యుత్ వాహనాన్ని వారు నడిపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువతకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు ఈ అవకా శాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించు కోవాలని సూచిం చారు.జి ల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా విద్యార్థులు ఆధునిక యంత్రాలపై శిక్షణ పొంది సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇటువంటి శిక్షణ కేంద్రాలు యువ తకు ఉపాధి అవకాశాలను పెంచడంలో కీలకంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు అంబాల శ్రీనివాస్, కళాశాల ప్రధానోపాధ్యా యుడు జమ్మూలాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# మార్చి 12 శిక్షణా కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### ప్రజా పాలన  ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల అమలుపై సమీక్ష



**భూపాలపల్లి, భూగోళం ప్రతినిధి:**ప్రజా పాలన ,ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల శిక్షణా తరగతులకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి సీఎస్ రామక్రిష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడీఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, అలాగే మార్చి 12న నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలనను మరింత ప్రజలకు చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అందుకు అనుగుణంగా మార్చి 12న నిర్వహించే శిక్షణా కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలుపై సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ అధికారులు, జిల్లా పంచాయతి అధికారుల నుండి రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు.

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు, పట్టణాల్లో శుభ్రత అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

### మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ఇఫ్తార్ విందులో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం రూరల్, భూగోళం:** కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తమ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు గిఫ్ట్ ప్యాక్ లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, ఆర్డిఓ హరికృష్ణ తహసిల్దార్ మధురకవి






సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్,, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ మాజీ ఎంపీటీసీ షమా పాష మామిండ్ల మల్లికార్జున గౌడ్, ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి




**డాక్టర్ సంగని మల్లేశ్వర్, పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు**

హన్మకొండ, భూగోళం : స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి.సావిత్రి బాయి పూలే అని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. మంగళవారం  కాకతీయ విశ్వవిద్యాలయం ,దూరవిద్యా కేంద్రం ప్రాంగణంలో పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 129వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి.ఈ సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) డాక్టర్ మల్లేశ్వర్ ముందుగా చదువుల తల్లి సావిత్రి బాయి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం మాట్లాడుచూ అందరూ చదవాలి...అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి.అని అన్నారు. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పదని కొనియాడారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.సావిత్రిబాయి స్ఫూర్తి తో ప్రతి మహిళా విద్యా బుద్దులు నేర్పించేందుకు కృషి చేయాలనీ అన్నారు' ఈ కార్యక్రమంలో  పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, ఆకా రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగాల  సుధాకర్,జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ సంపత్ కుమార్,విజయ్, మంద శ్యాం, గైని రవీందర్ పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఎస్ఐ అమూల్య స్వామి వారికి ప్రత్యేక పూజలు


**గణపురం రూరల్,భూగోళం :** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో టేకుమట్ల ఎస్ఐ గా నియమితులైన గైకవాడ అమూల్య మంగళవారం గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపురం రెండవ ఎస్ఐ గా పనిచేసిన అమూల్య మంగళవారం జరిగిన బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్ఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి బృందం

రామప్ప, భూగోళం: ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో భూపాలపల్లి లో జరుగుతున్న పెట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా రామప్ప దేవాలయాన్ని ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ సాయి నిరంజన్ గారి ఆధ్వర్యంలో సింగరేణి డిస్ట్రిక్ట్ నుండి వివిధ ఏరియాలో నుండి తరలివచ్చిన పాఠశాలల స్కౌట్స్ అండ్ గైడ్స్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి ఆలయ చరిత్రను మరియు ప్రాముఖ్యతను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కౌట్స్ లీడర్స్ శ్రీనివాసారావ్, స్వామి, మాస్టర్స్ రమేష్, కుమార్, భాస్కర్, శైలజ, ప్రకాష్, సుమన్ , నీలిమ , దిలీప్ పాల్గొన్నారు







# కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కెటీపిపిలో నిరసన

**గణపురం భూగోళం :** కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగా సంస్థలను ప్రైవేటుపరం చేయడం సరైంది కాదని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 1104,327,1335, టిజిపిఈఏ, టీఎస్ ఈఏ ఈఏ, అకౌంట్స్ అసోసియేషన్, ఎస్సీ ఎస్టీ, బీసీ, ఓసి అసోసియేషన్, సిఐటియు, ఏ ఐ టి యు సి, డిప్లమా అసోసియేషన్, టి ఆర్ వి కే ఎస్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.




# తాగు నీటి సమస్య తీర్చేందుకే బోరు బావి ఏర్పాటు




## గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

గణపురం, భూగోళం: వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు వేస్తున్నట్లు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధికా శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పాత తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని నర్సరీ ప్రాంతంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన నర్సరీ కోసం బోర్ వేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం బోర్ బావిలో సరిపడా నీళ్లు పడ్డాయని ప్రజల అవసరాల కోసం కూడా ఈ నీటిని అందిస్తామని తెలిపారు. వేసవికాలంలో కాలనీవాసులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో బోర్ పాయింట్ వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎస్ఐల బదిలీలు

## ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం

**భూపాలపల్లి, భూగోళం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ మంగళవారం కమీషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐల బదిలీలు ఇలా ఉన్నాయి. మొగుళ్లపల్లి మండల ఎస్ఐ బి అశోక్ గణపురం మండల ఎస్ఐగా బదిలీ అయ్యారు. టేకుమట్ల మండల ఎస్ఐ డి సుధాకర్ రేగొండ మండల ఎస్ఐ గా బదిలీ కాగా, చిట్యాల ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ భూపాలపల్లి 2వ ఎస్ఐ గా బదిలీ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి వేకెన్సీ రిజర్వ్ వీఆర్ ఎస్ సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి కొత్తపల్లి గోరి ఎస్ఐగా బదిలీ కాగా వేకెన్సీ రిజర్వ్ జయశంకర్ భూపాలపల్లి పి సతీష్ చిట్యాల ఎస్ఐగా బదిలీ అయ్యారు. వేకెన్సీ రిజర్వ్ ములుగు జిల్లా ఎం సురేష్ మొగుళ్లపల్లి ఎస్ఐ గా బదిలీ కాగా, వేకెన్సీ రిజర్వ్ జయశంకర్ భూపాలపల్లి జి అమూల్య టేకుమట్ల ఎస్ఐగా, గణపురం మండల ఎస్ఐ ఆర్ అశోక్ వేకెన్సీ రిజర్వ్ జయశంకర్ భూపాలపల్లికి, కొత్తపల్లి గోరి ఎస్ఐ ఎస్ దివ్య వేకెన్సీ రిజర్వ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీ అయిన నూతన ఎస్ఐలు పదవీ బాధ్యతలు స్వీకరించారు.


1/1

E1/01/Zone-I/2026
Z.O.O.No.76/2026

Office of the
Dy. Inspector General of Police,
Zone-I Kaleshwaram
Ramagundam, Dt:10.03.2026

ORDER

Sub: - Police - Zone-I Kaleshwaram, Ramagundam – Transfer and Posting of SIs of Police of Zone-I Kaleshwaram on administrative grounds - Orders - Issued.

Ref:- This Office PEB C.No. E1/01/Zone-I/2026, Dt.10.03.2025.

-o0o-

In pursuance to the orders issued vide reference cited, the following Sub Inspectors of Police of Zone-I Kaleshwaram are transferred and posted to the places noted against them at Column No. (04) with immediate effect on administrative grounds.

| Sl. No. | Name of the SI S/Sri | Working Place | Posted to |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | B. Ashok | SHO, Mogullapally PS | SHO, Ghanpur PS |
| 2. | D. Sudhakar | SHO, Tekumatla PS | SHO, Regonda PS |
| 3. | G. Shravan Kumar | SHO, Chityal PS | SI-II, Bhupalpally PS |
| 4. | S. Sai Triloknath Reddy | VR, JS Bhupalpally | SHO, Kothapally Gori PS |
| 5. | P. Sathish | VR, JS Bhupalpally | SHO, Chityal PS |
| 6. | M. Suresh | VR, Mulugu District | SHO, Mogullapally PS |
| 7. | G.Amulya | VR, JS Bhupalpally | SHO, Tekumatla PS |
| 8. | R. Ashok | SHO, Ghanpur(M) PS | VR, JS Bhupalpally |
| 9. | S.Divya | SHO, Kothapally Gori PS | VR, JS Bhupalpally |

The Superintendents of Police, JS Bhupalpally & Mulugu Districts are requested to take necessary action accordingly and report compliance.

Commissioner of Police,
Ramagundam.
I/c Dy. Inspector General of Police.
Zone-I Kaleshwaram, Ramagundam

# రైతుల ఆదాయం పెంపుకు సమగ్ర చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి,భూగోళం ప్రతినిధి:రైతుల ఆదాయం పెరిగేలా, వ్యవసాయ రంగం అభివృద్ధికి దోహదపడేలా సమగ్ర కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసి కార్యాలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులకు అత్యంత సమీపంగా పనిచేసే శాఖలు వ్యవసాయ ఉద్యానవన శాఖలేనని ఆయన పేర్కొన్నారు. రైతులకు పంటల దిగుబడి పెంపు, పంట మార్పిడి విధానం, ఎరువుల వినియోగం, నానో యూరియా వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే పంటల సాగు విధానాలు, యూరియా కోసం అనువర్తనం ద్వారా ముందస్తు నమోదు విధానం, పాడి పరిశ్రమ ప్రాధాన్యతపై రైతులకు వివరించాలని సూచించారు. అలాగే పామాయిల్ సాగుపై కూడా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి బాబూరావు, ఉద్యాన అధికారి సునీల్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పశువు సంపాదన సంరక్షించుకోవాలి

## మరిపెడ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి



మరిపెడ, భూగోళం : పశు సంపద భారతీయ కుటుంబ వ్యవస్థలో ఓ భాగమని, వాటిని సంరక్షించి పెంపొందించుకోవాలని మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ చైర్పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధిక టీక కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనాధగా



పశువులు మానవ పరిణామాభివృద్ధి క్రమంలో ప్రముఖ పాత్ర పోషించాలని పేర్కొన్నారు. వ్యవసాయ ఆధునీకరణ చెందుతున్న సమయంలో రైతులు పశువ సంపదను సంరక్షించుకోవాలన్నారు రైతులు ప్రభుత్వం అమలు చేస్తున్న పశు సంరక్షణ పథకాలను చదివినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయనంద్, మరిపెడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్ ,వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి, పశు వైద్యాధికారులు కిరణ్, కృష్ణ మనోహర్, వార్డు కౌన్సిలర్లు సురేష్, రమేష్, రాము, గౌతమ్ రెడ్డి, నీల, తిరుపతి, బేబీ రవి, సత్యవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, అలవాల ఉపేందర్, కొంపల్లి సురేందర్ రెడ్డి, అఫ్జల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## గీత కార్మికులకు170 కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ


**భూపాలపల్లి, భూగోళం ప్రతినిధి:** గీత కార్మికులకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు పేర్కొన్నారు.మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండలం ఎస్.ఎం.కొత్తపల్లి పరిధిలోని సోలిపేట తాళ్ల వద్ద బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గౌడ సమాజానికి ఉపయోగపడేలా ఒక్కరూపాయి విలువైన పథకాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు. గీత కార్మికులు ప్రతిరోజూ సుమారు 15 నుండి 30 చెట్ల వరకు ఎక్కుతూ తమ జీవనోపాధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. వారి భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ రక్షా కిట్లను అందజేస్తోందని చెప్పారు. పల్లెల్లోనే కాకుండా పట్టణాల్లో కూడా రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో తాటి,





ఈత చెట్లను పెంచి తాటి వృత్తిని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. అంతేకాక కాటమయ్య రక్షణ కిట్లను దశలవారీగా అన్ని గ్రామాలలోని గీత కార్మికులకు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాక ప్రభుత్వం కులవృత్తుల బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు అనంతరం గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కంకటి రాజవీరు గౌడ్ బీసీ సంక్షేమం శాఖ అధికారిణి ఇందిరా , ఎక్సైజ్ సీఐ రమ్యరెడ్డి ఎస్సై రబ్బాని భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,వైస్ చైర్మన్ శ్రీనివాస్ ,ఆర్.టి.ఐ సభ్యులు సుంకరి రామచంద్రయ్య, గౌడ సంఘం ప్రెసిడెంట్ ఉపాధ్యక్షులు ఉమ్మగాని.తిరుపతి గౌడ్ శ్రీనివాస్,గట్టు రవీందర్ గౌడ్, సర్పంచ భగవాన్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రదీప్ గౌడ్, గౌడ సంఘం ప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపురం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన బి. అశోక్




**గణపురం భూగోళం:** గణపురం నూతన ఎస్ఐ గా బి. అశోక్ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనను గణపురం పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ రామగుండం సీపీ (ఐజీ ఇన్-ఛార్జ్) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా కారణాలతో జరిగిన ఈ బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ రేఖ అశోక్ ను వేకెన్సీ రిజర్వ్ భూపాలపల్లి (వీఆ ర్ )కు బదిలీ చేశా రు. నూతనంగా నియమితులైన బి. అశోక్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.



# పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**గణపురం రూరల్, భూగోళం:** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశువులకు సోకే గాలి కుంటు వ్యాధి నివారణకు టీకా కార్యక్రమాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని ప్రారంభించి టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. గాలికుంటు వంటి వ్యాధులు వ్యాప్తి చెంద కుండా ముందస్తుగా టీకాలు వేయించడం అవసరమని సూచించారు. ప్రభుత్వం రైతుల పశుసంపదను కాపాడేందుకు పలు చర్యలు తీసుకుంటోందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విడిదినేని శ్రీలత, అశోక్, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కుమారస్వామి, తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్,బాలకృష్ణ,,ధర్మరావుపేట సర్పంచి పూజారి రాజేందర్ గౌడ్,ఉప సర్పంచ్ మారబోయిన ఐలయ్య, పశువైద్య సిబ్బంది అనిల్ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం

### 219 మందికి వైద్య పరీక్షలు

**గణపురం భూగోళం:** ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగా గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మిషన్ 99 లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 219 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిషా బేగం డాక్టర్ రాజ్ కుమార్ , గణేష్ , శ్రీనివాస్, రాహుల్ లు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి, సుచరిత, నిహారిక, హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఏఎన్ఎంలు ఆశాలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# ప్రకృతి వ్యవసాయంతో భూసారాన్ని పెంచవచ్చు ఏఈవో



**రామప్ప, భూగోళం:** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభం కలుగుతుందని వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ క్లస్టర్ ఏఈవో సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం పాలంపేట గ్రామంలో (నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫామింగ్)పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన సాగు ఖర్చు తగ్గడం, భూమి సారాన్ని పెంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం వలన రైతులు అధిక లాభాలు పొందవచ్చని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు వీరమల్ల సరళ, ఎలగొండ అరుణ, గ్రామ రైతుసంఘం సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**గణపురం,భూగోళం:** మండలంలోని గాంధీ నగర్ గ్రామ పరిధిలోని బుర్రకాయల గూడెం శివారులో మానస దేవి, నాగ దేవత ఆలయానికి మంగళవారం భూమిపూజ చేశారు. నిర్మాణ దాత జయ శంకర్ భూపాలపల్లి జిల్లా బార్ అసోసి యేషన అధ్యక్షుడు వలబోజు శ్రీనివాసాచారి, సమత దంపతులు భూమి పూజ కార్య క్రమాన్ని నిరహించారు. వందలాది సంవత్సరాల నాటి నయంబు విగ్రహాలకు ఆలయ నిర్మాణం జరపాలనే దృడ సంకల్పంతో శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వేదపండితులు కాగితపు సూర్యనారాయణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. తెలంగాణాలో మానస దేవి ఆలయం రెండవదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఆలయం పూర్తి అయాక భక్తుల సంఖ్య ఘన నియంగా పెరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వేల్పుల చిన్న రాజయ్య. కొండారి లింగయ్య. బాలకృష్ణ. నిర్మల వెంకటాచారి పాల్గొన్నారు.

### గాలికుంటు వ్యాక్సిన్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


### వెటర్నరీ అసిస్టెంట్ రాజు



**తాడ్వాయి-భూగోళం:** మండలంలోని పశురైతులు గాలికుంటు వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ రాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 10 నుంచి ఏప్రిల్ 9 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని మండల కేంద్రంలో 114 పశువులకు వ్యాక్సిన్ వేశామని మండలంలోని పశువు రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ ప్రసన్న, అటెండర్ శ్రీనాథ్ ఉన్నారు.

## ఎంజెపి లో ఘనంగా అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం





**గణపురం రూరల్, భూగోళం:** మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే ఎంజెపి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని మంగళవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిటిఎఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి పిల్లల వైద్యురాలు స్పందన హాజరై మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు రోజురోజుకు అధిక శ్రమకు, అవమానాలు ఎదుర్కొంటూనే ఎంతో వివక్షతకు గురవుతున్నారని ఒక డాక్టర్ గా రాణించడం, ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ చాలా గర్వంగా ఉందని డాక్టర్ స్పందన అన్నారు. మహిళలు సమాజంలో సమానత్వాన్ని సాధికారతను సాధించడానికి ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సుకు మరో ముఖ్య అతిథి మహాత్మ జ్యోతిబాపూలే సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ ఏ స్వప్న మాట్లాడుతూ సమాజంలో మహిళలు వివక్షతలు ఎదుర్కోవడం నిజమేనని ఈ వివక్షతలకు వ్యతిరేకంగా మాలాంటి వాళ్ళం మా పరిధిలో మేము ప్రయత్నిస్తున్నామని ఇంకా ఎంతో ప్రయత్నించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గతంతోనే పోల్చినప్పుడు స్త్రీల అక్షరాస్యత శాతం పెరగడం వల్ల కొంత చైతన్యం కూడా పెరిగిందని ఆ చైతన్యంతోనే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు విద్యారంగంలో మహిళా ఉద్యోగులు ఎంతో కష్టపడి సమాజం ఆశించిన ఫలితాలు సాధించినప్పటికీ ఆ గుర్తింపు రావడం లేదన్నారు ఇది స్త్రీలు అంటే చిన్న చూపు చూడడంలో భాగమేనని మాట్లాడారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా హాజరైన డి టి యఫ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అశోక్ ఏ తిరుపతి లో మాట్లాడుతూ 20వ శతాబ్దంలో మహిళలకు ఓటు హక్కు గాని ఇప్పుడు ఉన్నటువంటి ఎనిమిది గంటల పని దినంగానే ఎలాంటి హక్కులు లేకుండేవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి తిరుపతిరెడ్డి జిల్లా కార్యదర్శి లు ఈ వీరేశం ఎస్ వీరన్న సిహెచ్ ప్రభాకర్ రాష్ట్ర కౌన్సిలర్లు టి సుదర్శనం బి సుదర్శన్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు సిరాజుద్దీన్ గన్ పూర్ మండల అధ్యక్షులు రాంబాబు కమిటీ సభ్యులు సురేందర్ లతోపాటు సుమారు 30 మంది మహిళా టీచర్లు 450 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను డిటిఎఫ్ జిల్లా శాఖ మహిళా మార్గం అధ్యాపక జ్వాల పత్రికలతో సన్మానం చేశారు.

## పుస్తకాలు జీవితాన్ని మార్చగల గురువులు

**షైన్ పాఠశాల కరెస్పాండెంట్ అనిశెట్టి భానుచందర్ :**

**షైన్ పాఠశాలలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం :**



**భూపాలపల్లి, భూగోళం :** పుస్తకాలు జీవితాన్ని మార్చగల గురువులు అని షైన్ పాఠశాల కరెస్పాండెంట్ అనిశెట్టి భానుచందర్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక షైన్ పాఠశాలలో సోషల్ వీక్ వేడుకలలో భాగముగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పుస్తక ప్రదర్శనలో భాగముగా 100 మందికి పైగా విద్యార్థులు తమ దగ్గర ఉన్న పుస్తకాలను ప్రదర్శించారు. ఈ సందర్భముగా కరెస్పాండెంట్ భానుచందర్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన విజ్ఞానానికి వేదికలాంటిది అని అన్నారు. పుస్తకాల ప్రభావం విద్యార్థులపై ఎంతగానో ఉంటుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో పిల్లలు మొబైల్ వాడకం తగ్గించడం పుస్తకాలతోనే సాధ్యమని అన్నారు. చినిగిన చొక్కా అయినా వేసుకో గాని మంచి పుస్తకం కొనుక్కో అని పెద్దలు చెప్పారని ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఇంచార్జి రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొగుళ్ళ పల్లిలో ఘనంగా నవత వెంకన్న జన్మదిన వేడుకలు



**మొగుళ్ళపల్లి, భూగోళం :** మొగుళ్ళపల్లి మండల ఆరెకుల బంధువు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు ఫర్టిలైజర్స్ సీడ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ శ్రీ నాగూర్ల వెంకటేశ్వరరావు ( నవత వెంకన్న) జన్మదిన వేడుకలను 0 మండల అధ్యక్షుడు మోటె శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆరెకుల సంఘం నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణరావు, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటి ధర్మారావు, గణేష్ పల్లి మాజీ సర్పంచ్ తిప్పారపు యుగేందర్ , వార్డ్ మెంబర్ రంపిస శ్రీనివాస్ , ఎడ్లే వెంకటేశ్వరరావు ములకలపల్లి అనిల్ , రాజు ఆరెకుల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి

### గ్రామపంచాయతీలనీ పరిశుభ్రంగా ఉండాలి

### మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో పురుషోత్తం



**మరిపెడ, భూగోళం :**రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక పనులలో భాగంగా అన్ని గ్రామాలు పరిశుభ్రంగా పచ్చదనంతో ఉండాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ సీఈవో పురుషోత్తం అన్నారు. మంగళవారం మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామపంచాయతీనీ ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. మురికి కాలువల లో చెత్త ఉండవద్దని, మంచి నీళ్ల పంపుల వద్ద మురికి గుంటలు లేకుండా శుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బంది సూచించారు. పంచాయతీ కార్యదర్శులు 99 రోజుల ప్రణాళిక పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఓ ధరావత్ సోమల నాయక్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, కారోబార్ అలవాల యాదగిరి, గ్రామపంచాయతీ మల్టీ వర్కర్స్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టేకుమట్ల ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన అమూల్య



**టేకుమట్ల, భూగోళం:**టేకుమట్ల నూతన ఎస్ఐ గా గైక వాడ అమూల్య మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గణపురం రెండవ ఎస్ఐ గా పనిచేసిన అమూల్య మంగళవారం జరిగిన బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్ఐ గా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన సుధాకర్ రేగొండ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అమూల్యను సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మేడారం సర్పంచ్ పీరిల భారతి వెంకన్న



**తాడ్వాయి -భూగోళం:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేడారం సర్పంచ్ పీరిల భారతి వెంకన్న అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చెత్త తొలగింపు శ్రమదానం చేశారు. వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు సూచించారు. కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సతీష్ కుమార్,పూజారులు రానా రమేష్ ,భోజారావు తదితరులు పాల్గొన్నారు.

EDITOR K.S. Jagan, Printed, published Owned by Shanthi Publications, C/o Shanthi Offset Printers, Main road, Bhupalapally, Dist : Jayashankar Bhupalapally, Telangana(India)-506169. R.N.I.No. APTEL05521,Regd.No.67907.Postel Licence No. HNK/38/2016-2018,Cell No :9573644584